

- అందుబాటులోకి వచ్చిన స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు
- గుంటూరు, చెన్నయ్‌లకు వెళ్లకుండా స్థానికంగానే మెరుగైన వైద్యం
- నగరంలో నలుమూలలా విస్తరించిన వైద్యశాలలు

మెడికల్ హబ్‌గా ఒంగోలు

ఒంగోలు టౌన్: ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలకు ఒంగోలు నగరం మెడికల్ హబ్‌గా మారింది. జిల్లాలోని ప్రజలే కాకుండా ఇప్పుడు నెల్లూరు, పల్నాడు జిల్లాల నుంచి కూడా వైద్య చికిత్స నిమిత్తం ప్రజలు తలి వస్తున్నారు. రోజురోజుకీ అభివృద్ధి చెందుతున్న ఒంగోలు నగరంలో ఇప్పుడు స్పెషలిస్టు వైద్యులు, సూపర్ స్పెషలిస్టు వైద్యులు ఉన్నారు. గైనకాలజిస్టులు, జనరల్ ఫిజీషియన్లు, సర్జన్లు, ఆర్థోపెడిక్ వైద్యులు, న్యూరాలజిస్టులు, అంకాలజిస్టులు, గ్యాస్ట్రో ఎంటరాలజిస్టులు ఉన్నారు. నేత్ర వైద్యులు, దంతవైద్యులు కూడా ఆధునిక వసతులతో వైద్యశాలలను నిర్వహిస్తున్నారు. చిన్న పిల్లల స్పెషలిస్టులు ఎంతో మంది ఉన్నారు. బరువు తక్కువగా పుట్టిన పిల్లలకు, నెలతక్కువ పిల్లలకు కూడా ఆధునిక వైద్యం లభిస్తోంది. గతంలో గుండె జబ్బులు వస్తే హైదరాబాద్, విజయవాడలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. అంతదూరం ప్రయాణించడానికే కీలక సమయం గడిచిపోయేది. కానీ ఇప్పుడు గుండె జబ్బులకు కూడా అత్యంత నాణ్యమైన వైద్య చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. యాంజియోగ్రాం చేసేందుకు ఆధునిక సౌకర్యాలు ఉన్నాయి. గతంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని 60 అడుగుల రోడ్డు, సుందరయ్య రోడ్డులో వైద్యశాలలు ఉండేవి. నగరంతో పాటుగా వైద్యశాలలు విస్తరించాయి. ఇప్పుడు హైవే పరిసరాలు, అంజయ్య రోడ్డు, ముంగమూరు రోడ్డు, రైల్వేస్టేషన్ రోడ్డు, సంతపేట, రాంనగర్, నెల్లూరు బస్టాండు సెంటర్లలో కూడా అనేక వైద్యశాలలు అందుబాటులోకి వచ్చాయి. నగరంలోనే సూపర్‌స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేసి నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నారు. మంగమూరురోడ్డులోని బేతూన్ నర్సింగ్ హోం గురించి కొత్తగా ఎవరికీ చెప్పాల్సిన అవసరం లేదు. రంగారావు హాస్పిటల్‌గా కూడా ఇది ప్రసిద్ధి. డాక్టర్ తరిగోపుల స్వాతి సంతాన సాఫల్య వైద్యంలో అందెవేసిన చేయిగా వైద్యురాలిగా పేరొందారు. ఆమె ఆధునాతన వైద్య పరికరాలతో అత్యంత నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నారు. డాక్టర్ పురుషోత్తం కిడ్నీ, మూత్ర సంబంధ వ్యాధులతో బాధపడే వారికి వైద్యం అందిస్తున్నారు. బేతూన్ వైద్యశాలలో డాక్టర్ సందీప్ ప్రకాష్ ఎముకలు, కీళ్ల వ్యాధులకు సేవలందిస్తున్నారు. 60 అడుగుల రోడ్డులో 35 ఏళ్లుగా చర్మవ్యాధుల ఆస్పత్రిని నిర్వహిస్తున్న డాక్టర్ మందలపు



వెంకటరావు పర్యవేక్షణలో స్థాపించిన అరవింద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో డాక్టర్ మందలపు నరేంద్రబాబు గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్య సేవలను అందిస్తున్నారు. నగరంలోనే మొట్టమొదటిసారిగా ఆధునిక వైద్య పరికరాలతో మెట్రోసిటీ స్థాయి వైద్యాన్ని అందిస్తున్నారు. పల్మనాలజీ విభాగంలో డాక్టర్ భానుతేజ చికిత్సలు చేస్తున్నారు. ఇక మోకాలు నొప్పికి జాయింట్ రీ ప్లేస్‌మెంట్ వైద్యానికి విశ్వాస్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్‌లో అందరికీ అందుబాటు ధరల్లో మెరుగైన వైద్యసేవలందిస్తున్నారు. జాయింట్ రీ ప్లేస్‌మెంట్ ఆపరేషన్ల, కీ హోల్ చికిత్స, వెన్నెముక ఆపరేషన్లు, ఆర్థోస్కోపీ చేస్తున్నారు. విశ్వాస్‌లో సంతానం లేని వారికి ఆధునిక పద్ధతుల్లో చికిత్స చేస్తున్నట్లు డాక్టర్లు యర్రం నాగార్జునరెడ్డి, డాక్టర్ కొండారెడ్డి రాధిక తెలిపారు. గుంటూరు రోడ్డులోని శ్రీరామ్ మల్టీ స్పెషాలిటీ వైద్యశాలలో డాక్టర్ చాపల వంశీకృష్ణ జాయింట్ రిప్లేస్‌మెంట్, మోకాళ్ల మార్పిడి ఆపరేషన్లు తక్కువ ఖర్చుతో వైద్య సేవలందిస్తూ జిల్లాలో గుర్తింపు పొందారు. గైనకాలజీ విభాగంలో డాక్టర్ చాపల శాంతకుమారి ప్రసూతి వైద్య నిపుణులుగా, హై రిస్క్ ప్రెగ్నెన్సీ స్పెషలిస్టుగా మెరుగైన వైద్య సేవలందిస్తూ మంచి గుర్తింపు సాధించారు. జనరల్ మెడిసిన్‌లో డాక్టర్ సానల ధీరజ్‌బాబు, పల్మనాలజీ విభాగంలో డాక్టర్ నాగిడి కుమార్ వర్మ, దంత విభాగంలో డాక్టర్ నందలూరు సరయు, జనరల్, ల్యాపరోస్కోపిక్ విభాగంలో డాక్టర్ సున్నపు విజయ్‌కుమార్, చిన్న పిల్లల వైద్య విభాగంలో డాక్టర్ హరికృష్ణప్రసాద్, ఫిజియోథెరపీలో డాక్టర్ పి.ఏడుకొండలు సేవలందిస్తున్నారు. వైద్యశాలలో బీపీ, సుగర్, థైరాయిడ్, ఊపిరితిత్తులు, ఛాతీ సమస్యలకు 24 గంటలకు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. గతంలో అంజయ్యరోడ్డులో ఉన్న ఈ ఆసుపత్రి ప్రస్తుతం గుంటూరు రోడ్డులో నూతన భవనంలో అత్యాధునిక వైద్య సేవలతో అందుబాటులోకి తీసుకువచ్చారు. అంజయ్య రోడ్డులోని ఎయిమ్స్ హాస్పిటల్‌లో ప్రముఖ క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ రామలింగేశ్వరరావు అందుబాటులో ఐసీయూ వైద్య సేవలందిస్తున్నారు. ఈ వైద్యశాలలో న్యూరాలజిస్టు డాక్టర్ నీరజ దీర్ఘకాలిక వ్యాధులకు కూడా వైద్యం చేస్తున్నారు. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్ విభాగాలు ఉన్నాయి. డయాలసిస్ కూడా చేస్తున్నారు. ఆరోగ్యశ్రీ కింద వైద్య సేవలను అందిస్తున్నారు. గత 15 ఏళ్లుగా ప్రశాంతి హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కాన్పులు చేస్తున్నారు. నగరంలోని తిరుమల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నైపుణ్యం కలిగిన వైద్యులచే తుంటి మార్పిడి, కీళ్ల మార్పిడి ఆపరేషన్లు చేస్తున్నట్లు డాక్టర్ సునీల్ తెలిపారు. రవి తల్లి పిల్లల వైద్యశాలలో ప్రసూతి విభాగంలో స్త్రీల సమస్యలకు ఆధునిక చికిత్స చేస్తున్నారు. పురిటి పిల్లల విభాగం కూడా ఉంది. నవజాత శిశువుల కోసం ఎన్‌ఐసీయూ అందుబాటులో ఉంది. కరోనా సమయంలో అద్భుతమైన వైద్యసేవలు అందించడం ద్వారా ఒంగోలు నగర ప్రజల అభిమానాన్ని పొందిన డాక్టర్ రిచర్డ్స్ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా వైద్యశాల ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నారు. డెంగీ, మలేరియా, షుగర్‌లకు చికిత్స చేస్తున్నారు. గౌతమి దంత వైద్యశాలలో డాక్టర్ కె.తిరుమలరెడ్డి ఇంప్లాంట్ సెంటర్ నిర్వహిస్తున్నారు. అంజయ్య రోడ్డులోని ఒంగోలు పిల్లల వైద్యశాలలో డాక్టర్ మృదుల పురిటి పిల్లల వైద్య సేవలను అందిస్తున్నారు. నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలకు మెరుగైన వైద్యం అందిస్తున్నారు. పుట్టిన వెంటనే మెదడుకు ఆక్సిజన్ అందక ఏడ్వని పిల్లలకు ఇచ్చే హైపోథెర్మియా (బ్రెయిన్ కూలింగ్)లో ప్రత్యేక వైద్యం చేస్తున్నారు. ఇక ఆయుర్వేద వైద్యంలో మఠం బజారులో పేలప్రోలు ఛారిటబుల్ ట్రస్ట్ కాశయ్యస్వామి వారు ఉచిత వైద్య సేవలను అందిస్తున్నారు. రిటైర్డ్ మెడికల్ వైద్యులు డాక్టర్ పరాంకుశం హరిబాబు దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్సలు చేస్తున్నారు.